17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 13 మే 2024 | పేజీలు 8

### పోలింగ్ రోజున పటిష్ట

# బందోబస్తు చర్యలు తీసుకోండి

## అనంతపురం డీఎస్పీ టివివి ప్రతాప్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పోలింగ్ రోజున పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోవాలని అనంతపురం డీఎస్పీ టివివి ప్రతాప్ ఆదేశించారు. అనంతపురం నియోజకవర్గంలో పోలింగ్ బందోబస్తు విధులకు వెళ్తున్న పోలీసు అధికారులు, సిబ్బందితో ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఆయన సమావేశమయ్యారు. ఏమి చేయాలో, ఏమి చేయకూడదో దిశానిర్దేశం చేశారు. పోలింగ్ ప్రశాంతంగా మరియు విజయవంతంగా ముగిసేలా హోదాలు మరిచి అధికారులు, పోలీసు సిబ్బంది సమిష్టి కృషి చేయాలన్నారు. పోలింగు రోజున ఉదయం 6 గంటలకు విధులకు హాజరైంది మొదలు ఈవీఎంలు స్ట్రాంగ్ రూములకు తరలి వెళ్లేంతవరకు అంకితభావంతో పనిచేసి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఎక్కడా చిన్న సంఘటన జరిగేకి వీలు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని

మిగతా 3లో




### అనూహ్యంగా తెరపైకి..

# ఉరవ"కొండంత" మధు

**60:40 విశ్వ, కేశవ్‌ను వీడని గెలుపు ధీమా**

**ప్రధాన పార్టీ అభ్యర్థుల అంచనా తలకిందలు చేస్తున్న సెంటిమెంట్ అస్త్రం..**

**వారిద్దరిలో ఎవరు గెలిచినా ఒకటే అన్నట్లుగా వినికిడి**

**ఊహించని రీతిలో కుటుంబ సమేతంగా ప్రచారంతో ముందువరుసలోకి మధుసూదన్**

## ఉరవకొండలో మారుతున్న రాజకీయ సమీకరణలు

ఉరవకొండలో రాజకీయ సెంటిమెంట్ కొత్త పుంతలు తొక్కుతోంది. 2024 ఎన్నికల ప్రకటన ముందు వరకు ఆయన పోతే ఈయన ఈయన పోతే ఆయన. ఒకరు ఎమ్మెల్యే అయితే పైన అధికారం ఉండదు. మరొకరికి పైన అధికారం ఉంటే స్థానికంగా ఎమ్మెల్యే కాకపోవడం.

ఉరవకొండ, మేజర్ న్యూస్

02



### ఎంత ఎత్తుకు ఎదిగినా..

# మా తల్లి పాదాల వద్దే!

**నేటికీ మా అమ్మ సహకారం తీసుకుంటున్నా**

**మాతృదినోత్సవం రోజున పరిటాల సునీత స్పందన**

**తల్లి ఆశీర్వాదం తీసుకున్న పరిటాల సునీత**

రామగిరి మేజర్ న్యూస్ : రాజకీయంగా ఎంత ఎత్తుకు ఎదిగినా.. ఎంత పెద్ద కుటుంబంలో నేనున్నా.. నేను ఎప్పటికీ తల్లి పాదాల చెంతనేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో తల్లి సరస్వతమ్మ వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. సోమవారం పోలింగ్ ఉన్నప్పటికీ ప్రత్యేకంగా తన తల్లితో కాసేపు గడిపారు. పరిటాల సునీత తన సోదరి లక్ష్మితో కలసి సరస్వతమ్మ వద్ద ఆశీర్వాదం తీసుకుని కాసేపు ముచ్చటించారు. ఈ

03

# నేడే పోలింగ్

## నిర్భయంగా, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోండి : కలెక్టర్ వినోద్ కుమార్



**నేడు (13.05.2024)**

**ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్... జిల్లాలో అత్యధిక ఓటింగ్ శాతం సాధించడానికి సహకరించండి..**

**పోలింగ్, ఎన్నికల సిబ్బందికి ఆల్ ద బెస్ట్: కలెక్టర్**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క ఓటరూ నిర్భయంగా, స్వేచ్ఛగా మీ ఓటు హక్కును వినియోగించుకోండి అని అనంతపురం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. వినోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సర్వం సన్నద్ధం– అందరూ సహకరించండి అని ప్రజలు, ఓటర్లు, అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు, రాజకీయ పార్టీలు, మీడియాకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

మిగతా 2లో

**జిల్లాలో మొత్తం ఓటర్లు :** 20,18,162

**మొత్తం మహిళా ఓటర్లు :** 10,20,124

**మొత్తం పురుష ఓటర్లు :** 9,97,792

**మొత్తం ట్రాన్స్జెండర్ల ఓటర్లు :** 246

**వంద సంవత్సరాల పైబడిన ఓటర్లు :** 31

**ఎనభై సంవత్సరాల పైబడిన ఓటర్లు :** 25,211

**తొలిసారి ఓటు హక్కును వినియోగించుకుంటున్న 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు :** 49,234

**పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకున్న మొత్తం ఓటర్లు :** 22,274

**హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న సీనియర్ సిటిజెన్ ఓటర్లు :** 576



### ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా...

# ఎన్నికలు సజావుగా నిర్వహించండి

## ఉరవకొండ రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం కల్పించవద్దని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సూచించారు. ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ ఆదివారం పరిశీలించారు. ఎన్నికల సామాగ్రి నిర్వహణ పట్ల రిటర్నింగ్ అధికారి పలు విషయాలను వెల్లడించారు. నియోజకవర్గంలో 263 కేంద్రాలను 32 కౌంటర్స్ గా విభజించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ అధికారికి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ తో పాటు ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసినట్లు చెప్పారు. పోలింగ్ సిబ్బంది ప్రతి సెక్టార్ కు ఒక బస్సును

03



### భారతదేశంలోనే ప్రత్యేకమైన

# షిరిడి సాయిబాబా ఆలయం

**వినూత్న రీతిలో ఆలయ నిర్మాణం**

**సాయిబాబా కూర్చొని ఉన్న విగ్రహం ఇక్కడి ప్రత్యేకత**

## తాడిపత్రిలో నిర్మించిన జెసి ప్రభాకర్ రెడ్డి కుటుంబీకులు

**ఒకటిన్నర ఎకరాల్లో ఆలయ నిర్మాణం**

**ఆలయం మొత్తం సెంట్రల్ ఏసి**

**నాలుగున్నర కోట్ల వ్యయంతో ఆలయ నిర్మాణం**

**దేశంలోనే ఎక్కడా లేని విధంగా తొమ్మిదిన్నర అడుగుల పాలరాతి విగ్రహం**

**తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ ఐదవ క్రాస్ లో శిరిడి సాయిబాబా ఆలయం**

04



# వైసీపీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బాబా టీడీపీలోకి చేరిక



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జౌళి బాబా ఆదివారం టీడీపీలోకి మాజీ జడ్పీటిసి పిట్టా ఓబులరెడ్డి సమక్షంలో చేరడం జరిగిం. ది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి నియోజక వర్గం ఎంఎల్ఏగా పల్లె సింధూరరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించడానికి మైనా ర్టీలు పెద్ద సంఖ్యలో చేరడం జరిగిందనీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ తెలిపారు. కార్యక్ర మంలో మహబూబ్ భాష, లక్ష్మినారా యణరెడ్డి, వెంకట రంగారెడ్డి, షబ్బీర్, చాంద్ భాష, మహేశ్వ రరెడ్డి, నరసింహులు, శ్రీనివాసులు, వాసు తదితరులు పాల్గొన్నారు. 17

## వైసిపి నాయకుడు మృతి.. ఎమ్మెల్యే నివాళులు



నల్లచెరువు, మేజర్ న్యూస్: మండలంలోని పంతు లచెరువు పంచాయతీ, ఇందుకూరుపల్లికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , మాజీ సర్పంచ్ మహబూబ్ ఖాన్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి గ్రామానికి చేరుకుని మృతిడి భౌతిక కాయం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే గారితో పాటు స్థానిక ప్రజాప్రతిని ధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు నివాళులర్పించారు.

# అనూహ్యంగా తెరపైకి.. ఉరవ"కొండంత" మధు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ జనం నాడిని పసికట్టలేని ఆ ఇద్దరు ఏకంగా 60:40కి తెరతీశారని ఉరవకొండంత ప్రచారం జోరుగా ఇప్పటికీ సాగుతూనే ఉంది. వారిలో వారికి లోపాయి కారి ఒప్పందం కారణంగా ఒకరిని మరొకరు బాహ్య ప్రపంచానికి తెలిసేలా అవినీతి ఆరోపణలు చేసుకుంటున్నప్పటికీ కేవలం ఆరోపణలకే పరిమితం చేశారు. ఇలా చేయడం వల్ల ఏపీలోని ఆ ప్రధాన పార్టీల్లో వీరికి తప్ప మరొకరికి ( బడుగు బలహీన వర్గాలకు చెందిన ఏ ఒక్కరికి కూడా ) ఎమ్మెల్యేగా అవకాశం లభించలేదు. పై పైన ప్రధాన పార్టీలకు అంతా తెలిసిన వారికే పదేపదే అవకాశం ఇస్తూ ఉండడంతో వేసిన వారికే పదేపదే ఓటర్లు ఓటు వేయలేక ఈసారి కాసింత అలకబూని ఆ ఓట్లను కొత్తవారికి వేయాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. అలాంటి సమయంలో 2024 ఎన్నికల్లో ఉరవకొండంత సెంటిమెంట్ అస్త్రంను పటాపంచలు చేయడానికి వీరిద్దరి మధ్యలోకి ఎవరు ఊహించని రీతిలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా మధుసూదన్ రెడ్డి సకుటుంబ సపరివార సమేతంగా ప్రజల చెంతకు చేరుతూ ప్రచారం నిర్వహించడం ఆ నియోజకవర్గంలో పెద్ద హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీకి పొత్తులో భాగంగా సిపిఐ, సిపిఎంలు జతకట్టి తమదైన రీతిలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మధును గెలిపించుకునేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారనీ, మంచివాడిగా సౌమ్యుడుగా, అందరినీ కలుపుకొని పోయే స్వభావం కలిగిన మధుకు ఈసారి ఒకసారి ఓటు వేయాలనే ఆలోచనలో ఉరవ"కొండంతా ప్రజలు భావిస్తున్నారని 'మేజర్ న్యూస్' ప్రత్యేక పరిశీలనలో తేలింది. ఉరవకొండలో ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తాడో ఆ పార్టీ అధికారంలో లేకపోవడం. ఏ పార్టీ ఏపీలో అధికారంలో ఉంటే ఉరవకొండలో ఆ పార్టీ అభ్యర్థి ఓడిపోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. దాని పర్యవసానమో ఏమో గాని ఇది గత కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్న వాస్తవం. అందువల్ల ఏమో తెలియదు గానీ వైసిపి అధికారంలో ఉంటే ఇక్కడ టిడిపి అభ్యర్థి ఓడిపోవడం. టిడిపి అధికారంలో ఉంటే ఇక్కడ వైసిపి అభ్యర్థి ఓడిపోవడం జరుగుతుంది. అందువల్లేనట ఆ ప్రాంతం అభివృద్ధికి నోచుకోక ఆఖరికి వారిద్దరి మధ్య 60:40 పర్సంటేజీలా వ్యవహారం కూడా నడిచిందని బాహాటంగానే పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్ రెడ్డి కుండ బద్దలు కొట్టినట్లుగా ఎన్నో ఉదాహరణలను ప్రజలకు గుర్తు చేశారు. అందులో ఒకటి గాలిమరలనీ ఈ గాలిమరల ఆధారంగానే కేశవ్, విశ్వలు ఒకరు పోతే ఒకరు ఇన్చార్జిగా ఉంటూ ( ఎవరు అధికారంలో ఉంటే వారికి ) పెద్ద మొత్తంలో తాయిలాలు అందుతున్నాయన్న వాదనలు కూడా నియోజవర్గంలో వినిపించాయి. వీరిద్దరి లోపాయికారి వ్యవహారాలన్నీ బయటపెట్టినందుకే మధును అదే మన విశ్వ తమ్ముడు మధుసూదన్ రెడ్డి చేసిన బహిరంగ ఆరోపణలపై వైసిపి ప్రభుత్వం ఎలాంటి విచారణ కూడా చేయకుండానే పార్టీ నుండి సస్పెండ్ చేయించారు. ప్రస్తుతం అదే మధుసూదన్ రెడ్డికి భారత్ కూటమి పార్టీ, ఉరవకొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిపి సహాయ సహకారాలు అందిస్తున్నదని తెలిసింది.

### మరిన్ని వివరాలను పరిశీలిస్తే...

వ్యూహాత్మకంగా సకుటుంబ సపరివార సమేత ప్రచారంతో ముందు వరు సలోకి మధు దూసుకుపోతూ ఉరవకొండ అంత ప్రజల ఆదరణ అభిమానాలు పొందుతున్నారని నియోజకవర్గంలో ప్రజలు చర్చించు కుంటున్నారు. వారు పోతే వీరు.. వీరి పోతే వారు కాకుండా ఈ మారు తమ విలువైన ఓటును మంచి వ్యక్తులకు వేయాలనే ఆలోచనలో భాగంగానే వైసిపి, టిడిపి ప్రధాన పార్టీల అభ్యర్థులకు కాకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డికి ఓటు వేసి ఆశీర్వదించాలని ఆలోచనలో ఆ నియోజకవర్గ ప్రజలు ఉన్నారని తెలిసింది. ఏది ఏమైనా ఆ ఇద్దరి రాజకీయ సెంటిమెంట్ అస్త్రం భారత్ కూటమి అభ్యర్థి మంచోడిగా గుర్తింపు ఉన్న మధుసూదన్ కు ఏ మేరకు కలిసి వస్తుందో అన్నది ఫలితాల్లోనే తెలియాల్సి ఉంది.

# నేడే పోలింగ్...

▸▸ మొదటి పేజీ తరువాయి



నిష్పక్షపాతంగా, నిర్భయంగా, ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా పోలింగ్ విధులను నిర్వహించండి . పోలింగ్ అధికారులు, సిబ్బంది, పోలీసులు, కేంద్ర ప్యారామిలిటరీ బలగాలకు, మాజీ సైనికులు, ఎన్సిసి, ఎన్ ఎస్ ఎస్

**జిల్లాలో మొత్తం ఎన్నికల భద్రతా అధికారులు, సిబ్బంది : 2744**

**కేంద్ర బలగాలు : 91 , విభాగాలు - 2125**

**మాజీ సైనికులు, ఎన్సిసి, ఎన్.ఎస్.ఎస్ స్పెషల్ పోలీసు అధికారులు : 440 మంది**

**జిల్లాలో మొత్తం పార్లమెంట్ నియోజకవర్గాలు : 1 (అనంతపురం)**

**జిల్లాలో మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు : 8**

**(రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి, సింగనమల, అనంతపురం ఊర్బన్ కళ్యాణదుర్గం, రాప్తాడు )**

**అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం - ఎంపీ ఎన్నికకు పోటీలో ఉన్న అభ్యర్థులు : 21**

**8 అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యే ల ఎన్నికకు పోటీలో ఉన్న అభ్యర్థులు : 113**

**జిల్లాలో పోలింగ్ ఏర్పాట్లను కలెక్టర్ వినోద్ కుమార్ క్రింది విధంగా వివరించారు.**

వాలంటీర్లకు కలెక్టర్ తెలిపారు. ఎవరైనా పోలింగ్ కు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసినా ఉపేక్షించం,

**జిల్లాలో మొత్తం పోలింగ్ కేంద్రాలు : 2236**

**మొత్తం ఈ వీ ఎమ్ లు :**

**కంట్రోల్ యూనిట్లు : అసెంబ్లీ-2670, పార్లమెంట్-2322**

**బ్యాలెట్ యూనిట్లు : అసెంబ్లీ-3001, పార్లమెంట్-4686**

**వీవీ ప్యాట్లు : అసెంబ్లీ-3000, పార్లమెంట్-2595**

**రూట్లు : 241, సెక్టార్లు : 241, ఫ్లైయింగ్ స్క్వాడ్లు : 27**

**ఎస్. ఎస్. టీ లు : 38**

**చెక్ పోస్టులు :**

**వి.ఎస్.టి- 19, వి.వి.టి-18 మొత్తం ఎన్నికల సామాగ్రి పంపిణీ,**

**రిసెప్షన్ కేంద్రాలు : 08 , (పంపిణీ కేంద్రాలు): 08**

**(రిసెప్షన్ కేంద్రాలు) = 16 (మొత్తం), స్ట్రాంగ్ రూమ్ లు : 16**

**మొత్తం ఎన్నికల అధికారులు, సిబ్బంది :**

**ఆర్ ఓ లు : 8+1= 9, ఏ ఆర్ ఓ లు : 38**

**నోడల్ అధికారులు : 29, పీఓలు : 2236**

**ఏపీఓలు : 2236, ఓపీఓలు : 8944**

**మైక్రో అబ్జర్వర్స్ : 544, వెబ్ క్యాస్టింగ్ సిబ్బంది : 1239**

కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు - 144 సెక్షన్ అమలులో ఉంది అని తెలిపారు. సోషల్ మీడియా లో ఫేక్ న్యూస్, రూమర్స్ వ్యాపింప చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వదంతులను నమ్మవద్దు అని తెలిపారు. మొత్తం 2236 పోలింగ్ కేంద్రాల్లో ఈ రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది అని తెలిపారు.

**ఓటరు కార్డు లేకపోయినా**..భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన 12 గుర్తింపు కార్డుల్లో.. ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంక్ లేదా పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్, హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఎన్ పీ ఆర్ కింద ఆర్ జీ ఈ జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, దివ్యాంగుల గుర్తింపు కార్డు లలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు ను పోలింగ్ కేంద్రం పీఓ కు చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అని తెలిపారు.

కలెక్టరేట్ లో పోల్ మేనేజ్మెంట్ సిస్టం ఏర్పాటు.. ఇక్కడి నుండి పెద్ద డిజిటల్ తెరపై వెబ్ క్యాస్టింగ్ ద్వారా జిల్లా లో ఉన్న అన్నిపోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్.. మొత్తం 2236 పోలింగ్ కేంద్రాల పై జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతి క్షణం



పగడ్బందీగా పర్యవేక్షణ ద్వారా గట్టి నిఘా ఉంచామన్నారు. ఎన్నికల అక్రమాలపై, ఓటర్లకు డబ్బు, తాయిలాల పంపిణీపై సీవిజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. పీవో లు , రిటర్నింగ్ అధికారులు, నోడల్, సెక్టోరల్ అధికారులు, అన్నీ రకాల నిఘా స్క్వాడ్ల బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉండండి అని తెలిపారు.

భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లాలో సోమవారం నాడు (13-5-24) సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ను నిష్పక్షపాతంగా, నిర్భయంగా, ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించడానికి మొత్తం ఏర్పాట్లను పూర్తి చేసామని, 8 నియోజకవర్గాల నుండి పోలింగ్ సిబ్బంది ఎన్నికల అధికారులు, ఆర్టీసీ బస్సులలో 2236 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామగ్రి, ఈవీఎం లు, వివి ప్యాట్లతో తరలి వెళ్లారని, జిల్లా లో 20,18,162 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, పోలీసులు, కేంద్ర భద్రతా దళాల సిబ్బందితో గట్టి బందోబస్తు ను ఏర్పాటు చేయడం జరిగిందని.

ఓటరు జాబితాలో పేరున్న ఓటర్లందరూ తమ అమూల్యమైన, రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన ఓటు హక్కును నిర్భయంగా ఈ నెల 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు వినియోగించుకోవాలని, అనంతపురం జిల్లాలో ఈసారి అత్యధిక ఓటింగ్ శాతం సాధించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ కోరారు. ఎవరైనా పోలింగ్ కు లేదా శాంతి భద్రత లకు విఘాతం కలిగించినా, ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసినా, ప్రలోభ పెట్టినా ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వినోద్ కుమార్ హెచ్చరించారు.

ఆదివారం నాడు రాప్తాడు, అనంతపురం అర్బన్ తదితర అసెంబ్లీ కేంద్రాల ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడి ఎన్నికల పోలింగ్ సిబ్బంది తో మాట్లాడి, భోజనం తదితర సౌకర్యాలపై అరా తీసి, పోలింగ్ సిబ్బంది తో ఆప్యాయతతో మాట్లాడి..అందరికీ అల్ ద బెస్ట్ చెప్పి, పోలింగ్ విధులను నిష్పక్షపాతంగా, ఈసీఐ నిబంధనల మేరకు విజయవంతం గా నిర్వహించాలని కోరారు. వృద్ధులకు, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ ఛైర్స్ ఏర్పాటు చేశామని, అంధులకు బ్రెయిలీ బ్యాలెట్ స్ట్రిప్ ను ఈవీఎం లపై ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.




**టఫ్ ఫైట్.. టగ్ ఆఫ్ వార్.. ఆందోళనలో అభ్యర్థులు...**

**అసెంబ్లీ బరిలో 113, పార్లమెంట్ బరిలో 21 మంది అభ్యర్థులు**

**కేంద్ర బలగాలు.. మాజీ సైనికులు.. జిల్లా పోలీసులతో పహారా**

**కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించనున్న అధికారులు...**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఓటర్ దేవుళ్లను ఆకట్టుకునేందుకు అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రచార పర్వంలో మెప్పించే ప్రయత్నం చేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధిని అందలమెక్కి స్తామని ఊదరగొట్టారు. ఇంటింటికి సంక్షేమ ఫలాలు అంటూ చెప్పుకొచ్చారు. ప్రచారపర్వం పూర్తయి ఎన్నికల రోజు రానే వచ్చింది. 2024 సార్వత్రిక ఎన్నికలు టఫ్ ఫైట్.. టగ్ ఆఫ్ వార్ గా జరుగుతున్నాయి. ఏ పార్టీకి విజయం గ్యారెంటీ అన్న స్పష్టత లేదు. అభ్యర్థుల్లో ఎక్కడో బెరుకు తొణికిసలాడుతోంది. ఎన్ని సర్వేలు చెప్పిన.. పోలింగ్ బూత్ లోపలకు వెళ్లిన తర్వాత ఓటర్ నాడీ ఏవిధంగా మారుతుందన్న అంచనాకు ఎవరు రాలేకపోతున్నారు. ఫలితంగా అభ్యర్థులు పైకి కాన్ఫిడెంట్గా కనిపిస్తున్న.. ఓటర్ ఏ విధంగా వ్యవహరిస్తారన్న ఆందోళన వారిలో లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 8 శాసనసభ నియోజకవర్గాల్లో 113 మంది, అనంతపురం పార్లమెంట్ బరిలో 21 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని నేడు పరీక్షించుకోనున్నారు.

**కేంద్ర బలగాలు.. మాజీ సైనికులు.. జిల్లా పోలీసులతో పహారా...**

జిల్లాలో 2744 మంది ఎన్నికల భద్రత అధికారులు.. కేంద్ర బలగాలు 2125 మాజీ సైనికులు, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, స్పెషల్ పోలీస్ అధికారులు 440 మంది తో పహార కాస్తున్నారు. సెక్షన్ 144 అమలు చేయడంతో పాటు పోలింగ్ స్టేషన్ కు 200 మీటర్ల దూరం నుంచి కేవలం ఓటర్లను తప్ప ఎవరని అనుమతించరు.

**కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించనున్న అధికారులు...**

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 2236 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియను జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతిక్షణం పకడ్బందీగా పర్యవేక్షించనున్నట్లు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఎన్నికల అక్రమాలపై ఓటర్లకు డబ్బు తాయిలాల పంపిణీపై సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని, లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు ఫిర్యాదు చేసే వెసులుబాటు కల్పించారు. శాంతిభద్రతలకు ఎవరైనా విఘాథం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులు సిబ్బందిని ఆయన నిత్యం అప్రమత్తం చేస్తూ పలు సలహాలు సూచనలు చేస్తున్నారు.

## ఎంత ఎత్తుకు ఎదిగినా.. మా తల్లి పాదాల వద్దే

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో విజయం సాధించాలని సునీతను సరస్వతమ్మ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఆ రోజు గృహిణిగా ఉన్నా.. మంత్రి అయినా.. ఇప్పుడు రాజకీయాల్లో బిజీగా ఉన్నా.. నేను ఎప్పుడూ మా అమ్మను చూడంది ఉండలేనన్నారు. ఒక పెద్ద కుటుంబానికి వెళ్లినా.. ఎంత ఎదిగినా నేటికీ అమ్మ సహకారం ఉంటుందన్నారు. ఆమె లేనిదే నేను లేనని సునీత అన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించండి

▸▸ మొదటి పేజీ తరువాయి

కేటాయించినట్లు, వారికి భోజన వసతి ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ కు ఒకరోజు ముందు సాయంత్రం ప్రతి పోలింగ్ అధికారికి తన సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్ కు చేరుకునే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడం తమ వంతు బాధ్యతగా భావించి సిబ్బంది విధులు నిర్వర్తించాలని రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ ఎన్నికల సిబ్బందికి సూచించినట్లు తెలిపారు.

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:**

ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిస్థా యిలో మండలంలోని 24 బూతులలో పూర్తయినట్లు ఎన్నికల అధికారులు తెలిపా రు. మండల వ్యాప్తంగా పోలింగ్ బూత్ లో ఎన్నికల సిబ్బంది సర్వం సిద్ధం చేసుకు న్నారు. మండల వ్యాప్తంగా రాజకీయ పార్టీలు ముమ్మరంగా ఓటింగ్ శాతాన్ని పెంచడం కోసం సుదూర ప్రాంతాల నుండి ఓటర్లను స్వగ్రామాలకు తరలించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికల అధికారులు మండలంలోని పలు గ్రామాల్లో ఓటు యొక్క ఆవశ్యకత ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పిం చారు. వివిధ రాజకీ య పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికల కొరకు ఏజెంట్లు నియామకం ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేసుకునే ప్రక్రియలో నిమగ్నమయ్యారు.

**వేడుకగా శ్రీ పర్వతారేశ్వర స్వామి...**

# విగ్రహ ప్రతిష్ట పంచమ వార్షికోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో రాయంపల్లి గ్రామ శివారులో వెలసిన శ్రీ పర్వతేశ్వర స్వామి ఆలయంలో నూతన శిలా విగ్రహ, రాజగోపుర, కలస ప్రతిష్ట పంచమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం వేకువ జామున ముగియనున్నట్లు ఆలయ భక్త మండలి తెలిపారు. రాయంపల్లి, నేరమెట్ల, వ్యాసాపురం గ్రామస్తులు తమ ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ పర్వతేశ్వర స్వామి సన్నిధిలో లోక కళ్యాణార్థం నిర్వహించిన సప్త భజన కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. గురుదేవుల అనుగ్రహంతో స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం, చైత్ర బహుళ త్రయోదశి సోమవారం 2024 మే 6 వ తేదీ బ్రాహ్మి ముహూర్తమున సుప్రభాత సేవ భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాల నడుమ సుమంగళి లు చేత గంగ పూజలు చేసి గంగా జలాన్ని ఆలయానికి చేర్చారు. అనంతరం కళాశ స్థాపన, అఖండ దీప స్థాపన, స్వామివారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, మహా మంగళహారతి ఉదయం ఆరు గంటలకు ఓం నమః శివాయ అను శివ పంచాక్షరి దివ్య నామముతో సప్త భజన కు అంకురార్పణ చేశారు. తదుపరి వైశాఖ శుద్ధ షష్టి సోమవారం 2024 మే 13 తేదీన బ్రాహ్మి ముహూర్తములో గణపతి పూజ, ఉమామహేశ్వర పూజ, శ్రీ పర్వతీశ్వర స్వామి వారి జీవ సమాధికి మహా రుద్రాభిషేకం, సహస్రనామ బిల్వార్చన, విశేష అలంకారము ఉదయం 6 గంటలకు సప్త భజన ముగింపు మంగళహారతి, తదనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ మహా పుణ్యకార్యము ఉండబండ శ్రీ జూటూరు ఉమామహేశ్వర స్వామి, దేవస్థాన అర్చక బృందం, రాయంపల్లి, నేరమెట్ల, యాసాపురం గ్రామ అర్చకులు, జంగమ మహేశ్వరుల నేతృత్వంలో శాస్త్రోప్తంగా జరిగింది.

**ఘనంగా శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి**

## అట్టహాసంగా నగరోత్సవం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జగద్గురు శ్రీ ఆదిశంకరా చార్యులు జయంతి ఉత్సవాలు ఆదివారం స్థానిక ఒకటో రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో బ్రాహ్మణ ఉపనయన సేవా సంఘం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆదిశంకరా చార్యుల చిత్రపటంతో అట్టహాసంగా నగరోత్సవాన్ని నిర్వహించారు. ఆలయంలో స్వామివారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకాలు విశేష పూజలను నిర్వహించారు. రిత్వికుల మంత్రోచ్ఛా రణతో ఆధ్యాత్మికత సంచరించుకొంది. శారదా నగర్ లోని శ్రీ శృంగేరి శంకరమఠంలో ఆదిశంకరా చార్యులకు విశేష పూజలు, అభిషేకాలు చేశారు. 9:30 గంటలకు మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాధన గావించారు. కార్యక్రమంలో రఘు రామారావు, సాయి శివరాం, మధుసూదన్, జోషి, రామ సుబ్రహ్మణ్యం, శివరాం, ప్రకాష్, సతీష్, సత్యనారాయణ ఆనంద్ పాల్గొన్నారు.

# పోలింగ్ రోజున పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోండి

▸▸ మొదటి పేజీ తరువాయి

సూచించారు. ఓటు వేయడానికి వచ్చిన ప్రజలతో గౌరవంగా మర్యాదగా మెలగాలని తెలియజేశారు. ప్రిసైడింగ్ అధికారి ఉత్తర్వులు మేరకే నడుచుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిఐలు రెడ్డప్ప, క్రాంతి కుమార్, ధరణి కిషోర్, ప్రతాపరెడ్డి, నారాయణరెడ్డి మరియు అనంతపురం నియోజకవర్గ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం



**నల్లమాడ,మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల కోసం మండల వ్యాప్తం గా సర్వం సిద్ధం చేయ డం జరిగింది. ఇందు కోసం 39 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే నేడు సోమ వారం ఎన్నికలలో తమ ఓటు హక్కును మండల వ్యాప్తంగా 33 వేల 733 మంది ఓటర్లు ఉన్నారు. ఒకరు జెండర్ ఉన్నారు. 16,878 మహిళలు, పురుషులు 16,854 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కోసం అన్ని ప్రాంతా లలో అన్ని సౌకర్యాలతో సర్వం సిద్ధం చేయడం జరిగింది. పోలింగ్ ఓటు వేయడానికి ప్రజలుఏడు గంటల నుంచి సాయం త్రం 6 గంటలకు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఉన్నారు. ఇటువంటి సంఘటనలకు తావు ఇవ్వకుండా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో నేడు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగిం చుకుని ప్రజాస్వా మ్యబద్ధంగా వ్యవహరించి తోడ్పాటు అందించాలని అధికారులు కోరుతున్నారు.



## క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర సాయుధ బలగాల పోలీసులచే బందోబస్తు

**జిల్లా కేంద్రంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాన్ని విజిట్ చేసి అక్కడి పరిస్థితులను కేంద్ర సాయిధ పోలీసులకు వివరించిన వన్ టౌన్ సిఐ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని నీరుగంటి వీధిలో ఉన్న భగత్ సింగ్ పాఠశాల క్రిటికల్ పోలింగ్ కేంద్రాన్ని వన్ టౌన్ సిఐ రెడ్డప్ప ఈరోజు విజిట్ చేశారు. ఆ పోలింగ్ కేంద్రం వద్ద కేంద్ర సాయుధ బలగాల సిబ్బందిని బందోబస్తు కోసం నియమించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసి ఈవిఎంలు స్ట్రాంగు రూంలకు తరలి వెళ్లేంతవరకు వీరు ఆ పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు చేపట్టనున్నారు. ఈనేపథ్యంలో... అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఆ పోలింగ్ కేంద్రం పరిధిలోని పరిస్థితులను సిఐ రెడ్డప్ప సిఏపిఎఫ్ ( సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్) సిబ్బందికి వివరించారు.



## పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు సిబ్బందికి సూచనలు చేస్తున్న పోలీసు అధికారులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పోలింగు కేంద్రాల వద్ద బందోబస్తు నిమిత్తం చేరుకున్న పోలీసు సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచిస్తున్నారు. సోమవారం జరుగనున్న పోలింగ్ నేపథ్యంలో ఈవిఎంలు పటిష్ట భద్రత నడుమ పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నాయని.. వాటిపట్ల అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రేపు ఉదయమే 5:30 గంటలకు విధుల కోసం సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. ఆతర్వాత 100 మీటర్ల పరిధి లైన్లు వేసుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారి ఉత్తర్వుల మేరకు నడుచుకోవాలని... ఏదైనా ఘటన చోటు చేసుకుంటే వెంటనే మొబైల్ బృందాలకు తెలియజేయాలని సూచించారు.






## గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ వారి ఫ్లాగ్‌షిప్ ఈవి షోరూమ్ అనంతలో ప్రారంభం

**అనంతపురం, మేజర్ న్యూస్** : ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో మార్గదర్శ కంగా కొనసాగుతున్న గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో తన మొదటి షోరూమ్‌ను ప్రారంభించడం ద్వారా స్థిరమైన మొబిలిటీ పట్ల తన నిబద్ధతనుచాటుకుంది. రామ్ నగర్‌లోని నీరు ప్రగతి పార్క్ వద్ద వ్యూహాత్మకంగా రూపొందించబడిన ఈ అత్యాధునిక సదుపాయం 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక షోరూమ్ మరియు ప్రత్యేకసర్వీస్ సెంటర్ రెండింటినీ కలిగి ఉంది.ఆటోమోటివ్ రంగంలో పేరుగాంచిన ఎస్.కె మోటార్ కార్పొరేషన్‌తో భాగస్వామ్యంతో, గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ అనంతపురం, దాని పరిసర ప్రాంతాలలో రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. షోరూమ్ గోదావరి యొక్క అత్యాధునిక శ్రేణి ఎలక్ట్రిక్ వాహనాలను ప్రదర్శిస్తుంది. గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ సీఈవో హైదర్ ఖాన్ మాట్లాడుతూ అనంతపురంలో కంపెనీ అడుగుపెట్టడంపై తన విజన్‌ను ప్రకటించారు. "వినూత్నమైన, పర్యావరణఅనుకూలమైన రవాణా పరిష్కారాలను శక్తివంతమైన అనంతపురం నగరానికి తీసుకురావడానికి సంతోషిస్తున్నామని తెలిపారు.ఈ ప్రారంభ షోరూమ్ ఈ ప్రాంతంలో స్థిరమైన మొబిలిటీని ప్రోత్సహించడం, కార్బన్ విస్తరణనుతగ్గించడం కోసం మా ప్రయాణంలోఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్‌లో, రాబోయే తరాలకు పచ్చని, మరింత స్థిరమైనప్రపంచాన్ని సృష్టించేందుకు క్లీన్ ఎనర్జీ, అత్యాధునిక సాంకేతికత కలిసి మొబిలిటీయొక్క భవిష్యత్తును పునర్నిర్మించాలనే దృక్పథంతో మేము ముందుకు సాగుతున్నామన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి మరియు పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన మరియు మరింత సంపన్నమైనభవిష్యత్తుకు మార్గం సుగమం చేసే మా మిషన్‌లో అనంతపురంలో మా బ్రాంచ్ ప్రారంభించడం ఒక కీలక దశ అన్నారు. ఎస్ మోటార్ కార్పొరేషన్ వ్యవస్థాపకులుమిస్టర్ తమ్మినేని హరి కృష్ణ మాట్లాడుతూ "గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ ఆటోమోటివ్రంగంలో నిరంతర ఆవిష్కరణలు మరియు స్థిరత్వానికి ప్రసిద్ధి చెందిన బ్రాండ్ అన్నారు. మేము వారితో భాగస్వామ్యం చేసుకున్నందుకు చాలా సంతోషిస్తున్నామన్నారు. అత్యాధునిక ఎలక్ట్రిక్ వాహనాలనుమరియు అసాధారణమైన సేవలను అనంతపురంకు తీసుకురావడం మా సమిష్టి లక్ష్యన్నారు. మా కస్టమర్-సెంట్రిక్విధానం, ఇవి టెక్నాలజీలో బాగా ప్రావీణ్యం ఉన్న నాలెడ్జ్‌ఉన్న సిబ్బందితో, మేము అసమానమైన అనుభవాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.అనంతపురంకు గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ రావడం పట్ల దాని నిబద్ధత మొదటి షోరూమ్‌ను మించిపోయింది. హిందూపురం, తాడిపత్రి వంటి ప్రాంతాలలో రాబోయే షోరూమ్‌లతో పాటు ఈ ప్రాంతంలోతన మార్కెట్టును విస్తరించేందుకు కంపెనీ ప్రతిష్టాత్మకమైన ప్రణాళికలను కలిగి ఉందన్నారు. ఈ విస్తరణ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్‌లో ముందున్నదాని స్థితిని బలోపేతం చేస్తుందని తెలిపారు.

## సౌకర్యాలు లేక
# భక్తుల కష్టాలు..!




### శనివారం మంగళవారం వచ్చిందంటే నరకయాతనే
### సౌకర్యాలు కల్పించడంలో దేవాలయ అధికారులు విఫలం
### ఆదాయము ఘనమైన సౌకర్యాలు శూన్యం

**గుంతకల్ అర్బన్ మేజర్ న్యూస్**

గుంతకల్ మండలంలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది ఇక్కడికి నిత్యం వేల సంఖ్యలో ఇతర రాష్ట్రాలు జిల్లాల నుంచి భక్తులు వస్తుంటారు వచ్చినటువంటి భక్తులు స్వామివారికి ముడుపులు కార్మికులను ఎంతో ఇస్తుంటారు వారికి అన్ని సౌకర్యాలు కల్పించి స్వామివారి దర్శనం కల్పించాల్సిన కసాపురం దేవాలయ అధికారులు విఫలం చెందుతున్నారని చెప్పవచ్చు

### స్వామి వారి దర్శనం కావాలంటే కాలు భగభగ అనాల్సిందే

స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తమ పాదరక్షకులను దేవాలయం పక్కన కొంత దూరంలో వదులుతారు అక్కడి నుంచి మిట్ట మధ్యాహ్నం గాని సాయంత్రం వేళ గాని స్వామివారిని దర్శించడానికి వెళ్లాలంటే కొంత దూరం పాదరక్షకులు లేకుండా నడవాల్సిందే అక్కడ భక్తులు నడిచేందుకు వీలుగా ఆలయ అధికారులు ఎటువంటివి సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు దాంతో భక్తులు కాలు మండుతూ వేడి ఎక్కుతున్న అలాగే స్వామివారిని దర్శించు కుంటున్నారు అనేక దేవాలయాలలో ఆలయ అధికారులు స్వామివారి భక్తుల కోసం అనేక సౌకర్యాలు ఏర్పాటు చేసిన ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు

### నిత్య అన్నదానము ఉన్న వృధానే

దేవాలయంలో ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదానం జరుగుతూనే ఉంది స్వామివారి దర్శనానికి వచ్చినటువంటి భక్తులకు అనేకమందికి అన్నదానం కల్పించాల్సిన అధికారులు కేవలం కొంతమందికి మాత్రమే అని లిమిట్ ద్వారా అన్నదానంను టికెట్లు ఇస్తున్నారు దాంతో కొందరికి మాత్రమే భోజనం కలుగుతుంది మిగతా అందరూ పస్తులు ఉంటూ దేవాలయ ప్రాంగణంలో ఉండేటువంటి హోటల్స్ లోను కాసులు ఖర్చు పెడుతూ భోజనాలు చేస్తున్నారు అంతేకాకుండా ఆలయ అధికారులు మరియు అక్కడ పనిచేసే సిబ్బంది వారు కూడా ఆ లిమిట్ పెట్టినటువంటి టోకెన్లు లోనే వారే తీసుకుంటూ ప్రతిరోజు భోజనాలు చేస్తున్నారు తప్ప స్వామి వారి దర్శనానికి వచ్చినటువంటి భక్తులకు భోజనం దక్కడం లేదు దీనిపై అనేకసార్లు భక్తులు గొడవలు చేసిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు



### తాగునీరు లేక భక్తుల ఇబ్బందులు

ప్రస్తుతం వేసవికాలం కొనసాగుతుంది దేవాలయ అధికారులు దేవాలయ ప్రాంగణంలో ఎక్కడ మినరల్ వాటర్ ను ఏర్పాటు చేయలేదు దేవాల యం పక్కనే ఒక ట్యాంకును ఏర్పాటు చేసిన అందులో నీరు ఎప్పుడూ ఉండవు ఆ ట్యాంకు కూడా ఎప్పుడు పాచి పట్టి అపరిశుభ్రంగా ఉంటుం ది అందులో ఎప్పుడు నీరు లేకపోవడంతో తాగడా నికి నీరు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు దాంతోపాటుగా దేవాలయం ఎదురుగా ఉండేటువంటి దుకాణాలలో వందల రూపాయలు ఖర్చుపెట్టి తాగునీరు తీసుకుంటూ దప్పికను తీర్చుకుంటున్నారు అంతేకాకుండా దేవాలయ ప్రాంగణంలో అనేకంగా కోతులు సంచారం చేస్తున్నాయి అవి కూడా తాగడానికి నీరులేక నరకయాతన అనుభవిస్తున్నాయి గతంలో తాగడానికి నీరు లేక ఎన్నో కోతులు చనిపోయిన రోజులు కూడా ఉన్నాయి

## భారతదేశంలోనే ప్రత్యేకమైన
# షిరిడి సాయిబాబా ఆలయం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**
అనంతపురం జిల్లాలోని తాడిపత్రి పట్టణంలో ప్రత్యేకమైన సాయిబాబా ఆలయాన్ని జెసి కుటుంబ సభ్యులు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ విద్యార్థి పాఠశాల సమీపంలో అత్యంత భక్తి శ్రద్ధలతో సాయిబాబా ఆలయాన్ని నిర్మించారు. ఒకటిన్నర ఎకరాలో ఆలయ నిర్మాణం చేపట్టారు. నాలుగున్నర కోటి వ్యయంతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. ఆలయం ప్రాంగణం మొత్తం సెంట్రల్ లైజ్డ్ ఏసీ గా తీర్చిదిద్దారు. నగరంలోని సంజీవ్ నగర్ 5వ క్రాస్ లో ఆలయాన్ని నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. తొమ్మిదిన్నర అడుగుల పాలరాతితో నిర్మించిన సాయిబాబా కూర్చొని ఉన్న విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఆలయాన్ని అత్యంత వైభవంగా తీర్చిదిద్దారు. ఈ విగ్రహం యావత్ భారత దేశంలోనే ప్రత్యేకమైనదని భక్తులను ఆకర్షిస్తుంది. షిరిడి సాయిబాబా కూర్చొని ఉన్న విగ్రహం ప్రత్యేకమైనది. షిరిడి సాయిబాబా విగ్రహంతో పాటు నందీశ్వర స్వామి, విగ్నేశ్వర స్వామి,







ఈశ్వర స్వామి ఆలయాలను నిర్మించారు. ఒకే ఆలయంలో నలుగురు దేవత మూర్తులను ఏర్పాటు చేయడం ఈ ఆలయం ప్రత్యేకత. ఇటీవల జానకి రామయ్య శర్మ నేతృత్వంలో ప్రత్యేకంగా స్వామివారికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేసి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా ప్రత్యేకమైన చావిడీలను ఏర్పాటు చేశారు. మహిళలకు పురుషులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి తమ భక్తి పారవశ్యాన్ని వారు పొందుతున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తాడిపత్రి పట్టణంలో సాయిబాబా ఆలయాన్ని నిర్మించడం ప్రత్యేకమైన బాబా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విశేషంగా చెబుతున్నారు.

## నేడు ఎన్నికలు..

**– జిల్లావ్యాప్తంగా రెండు ఎంపీ 14 ఎమ్మెల్యే స్థానాలకు పోలింగ్**

**– జిల్లా వ్యాప్తంగా పకడ్బందీ చర్యల నేపథ్యంలో ఎన్నికలు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు పార్లమెంట్ 14 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి పోలింగ్ జరగనుంది. జిల్లావ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల పరిధిలో ఇప్పటికే ఎన్నికల సిబ్బంది ఈవీఎంలతో చేరుకున్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలను అధికార యంత్రాంగం చేపట్టారు. ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన నేపథ్యంలో ఇటు రెవెన్యూ అటు పోలీసు యంత్రాంగం వీటిని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కేంద్ర బలగాలు సాయిదబలగాలతో పూర్తిస్థాయిలో కేంద్రాల వద్ద పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ ను ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మొబైల్ పార్టీని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారు. ఇబ్బందులు ఎదురైతే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడడం లేదు.

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్**

**– సోషల్ మీడియాలో వైసిపి తప్పుడు ప్రచారంపై మండిపాటు**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అనంతపురం నగరంలోని శ్రీశ్రీ నగర్ కాలనీ పట్టాల కోసం గత 12 సంవత్సరాలుగా సిపిఎం ఆం దోళనలు చేసిందన్నారు. ఫలితంగా 2023 మే 18 వ తేదీన అధికారులు ఇంటి పట్టాలు ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి విరాంభూపాల్ మాట్లాడిన ఉపన్యాసాన్ని వైసిపి సోషల్ మీడియాలో ఇప్పుడు ప్రచారం చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. పట్టాలు ఇచ్చిన సందర్భంగా అధికారులను, శాసనసభ్యులను గౌరవిస్తూ మాట్లాడిన విషయాలను పోలింగ్ కు ఒక్క రోజు ముందు పోస్ట్ చేసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రయత్నించడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ కలిసి ఇండియా కూటమిలో భాగంగా పోటీ చేస్తున్నప్పుడు సందర్భం లేనటువంటి వీడియోలను సోషల్ మీడియాలో పెట్టి ఓటర్లలో గందరగోళాన్ని సృష్టించి లబ్ధి పొందాలని చూడటాన్ని ఓటర్లు గుర్తించాలని ఆయన కోరారు. అనంతపురం అర్బన్ స్థానానికి సిపిఐ అభ్యర్థి జాఫర్ కంకి కొడవలి గుర్తుకు, పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి పాల మల్లికార్జున హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వి. రాంభూపాల్ విజ్ఞప్తి చేశారు.

## కదిరివాసి కే.అబ్దుల్ హక్‌కు పిహెచ్‌డి పట్టా



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన కె.అబ్దుల్ హక్ కుప్పంలోని ద్రావిడ యూనివర్సిటీలో ప్రొఫెసర్ డాక్టర్ మురళీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఫెమినిస్ట్ సెన్సిబిలిటీ ఇన్ పోస్ట్ ఇండిపెం డెన్స్ ఇండియన్ ఇంగ్లీష్ ఫిక్షన్ అన్న అంశంపై పరిశోధన చేయ డం జరిగిందని తెలిపారు. ఈ పరిశోధనలకు గాను పీహెచ్ డి పట్టా పొందడం జరిగిందని ఆయన తెలియజే శారు. ప్రస్తుతం కె .అబ్దుల్ హక్ బెంగళూరు నార్త్ యూని వర్సిటీ (కోలార్)లో ఐస్క్రీం ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తు న్నారు. కదిరి పట్టణవాసి అసిస్టెంట్ ప్రొఫెసర్ అబ్దుల్ హక్ పిహెచ్డి పట్టా పొందడంపై తల్లిదండ్రులు అబ్దుల్ రెహమా న్, నూర్జహాన్, భార్య షాహిదా బేగం, బంధుమిత్రులు స్నేహితులు ఆయనకు అభినం దనలు తెలియజేయడంతో పాటు హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా జన్మదిన వేడుకలు

కదిరి టౌన్, మేజర్ న్యూస్: కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తర్ భాష జన్మదిన వేడుకలను సోమవారం ఆయన అభిమానులు వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక అత్త రెసిడెన్సి నందు వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్, సమీర్ ఖాన్ లు మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాషా కు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయనను ఘనంగా సన్మా నించారు. కార్యక్ర మంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఓటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించండి..

**– ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి**

**– కదిరి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంను పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుభూక్ కుమార్**

**– మడకశిర, పెనుగొండ, పుట్టపర్తి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు**





**పుట్టపర్తి, మేజర్‌న్యూస్ :** ఓటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వర్తించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుభూక్ కుమార్, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. మడకశిర, పెనుగొండ, పుట్టపర్తి, కదిరి అసెంబ్లీ నియోజకవర్గాల కు సంబంధించి ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం సాధారణ ఎన్నికల పరిశీలకులతో పాటు జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ పోలింగ్ సామాగ్రి ఆయా పంపిణీ కేంద్రాలను వేరువేరుగా తనిఖీ చేశారు. కదిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సాధారణ పరిశీలకులు అనుభూక్ కుమార్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం కదిరి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వంశీ కృష్ణ ద్వారా ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాట్లు, వసతులు, రూట్ల కేటాయింపు తదితర విషయాలను అడిగి తెలుసుకొని అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ పనులు నిర్వర్తించాలని ఆదేశించారు. కదిరి నియోజ వర్గానికి సంబంధించి మొత్తం పోలింగ్ కేంద్రాలు 281 కాగా, 337 పోలింగ్ అధికారులు, 337 అసిస్టెంట్ పోలింగ్ అధికారులు సుమారు 25 34 20 మంది ఓటర్లు కదిరి నియోజవర్గంలో ఉన్నారు.

అదేవిధంగా మడకశిర లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పెనుగొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పుట్టపర్తి ఆర్డిఓ కార్యాలయం పక్కన ఉన్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ మడకశిర నియోజక వర్గంలో 241 పోలింగ్ స్టేషన్లు, సుమారు 2,10, 804మంది ఓటర్లు 289 పోలింగ్ అధికారులు 289 అసిస్టెంట్ పోలింగ్ అధికారులు 25 రూట్ల లో సెక్టార్ అధికారులు 25 మంది, తదితరులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. పెనుగొండ నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ కేంద్రాలు 265 ఉన్నాయని సుమారు 2,35, 986 మంది ఓటర్లు ఉన్నారని మంది పోలింగ్ అధికారులు 318 అలాగే 318 అసిస్టెంట్ పోలింగ్ అధికారులు ,పుట్టపర్తి నియోజకవర్గం లో మొత్తం ఆరు మండలాలు, 241 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, సుమారు 2,11,062 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా నియోజకవర్గంలో 289 మంది పోలింగ్ అధికారులు, అలాగే 289 మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు తదితరులు ఎన్నికల విధులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత పోలింగ్ ఆఫీసర్ ఆయా కౌంటర్ల ద్వారా పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా తీసుకొని ఆయారూట్లకు వీలైనంత త్వరగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రతి సెక్టార్ కు ఒక బస్సును కేటాయించడం జరిగిందని పోలింగ్ సిబ్బంది కు భోజన సౌకర్యం కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంకాలం 6:00 వరకు జరిగే ఎన్నికలను సజావుగా నిర్వహిం చేందుకు ముందస్తు ప్రణాళికను రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మాక్ పోలింగ్‌ను ఆయా రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో నిర్వహించాలన్నారు. అదేవిధంగా మాక్ పోల్‌లో కనీసం 50 ఓట్లు వేయించాలని తర్వాత వాటిని బ్లాక్ కవర్‌లో భద్రపరచాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 7 గంటలకు ఖచ్చితంగా ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఆయా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఇప్పటికే అన్ని ప్రచారం మాధ్యమాల ద్వారా ఓటు వినియోగంపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పోలింగ్ రోజున జిల్లాలో ఎక్కడ కూడా సమస్యలు లేకుండా ఎన్నికలను సజావుగా నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతా ంవరణంలో జరిగే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం పోలింగ్ సిబ్బంది పోలింగ్ సామాగ్రిని తీసుకొని ఆయా రూట్లలో పోలీసు భద్రత మధ్య బస్సులు తదితర వాహనాల ద్వారా ఆయా పోలింగ్ స్టేషన్ల రూట్ లకు లకుబయలుదేరి వెళ్లారు.

ఈ కార్యక్రమంలో మడకశిర రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ,పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, తాసిల్దార్ లు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దారులు పలువురు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు మండలానికి 80మంది పోలీస్ సిబ్బంది : ఎస్సై



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికల్లో నిర్వహణలో భాగంగా మండలంలో 13వ తేదీ (సోమవారం) జరిగే ఎన్నికలకు మండల వ్యాప్తంగా ఉన్న 43 పోలింగ్ కేంద్రాలకు 80 మంది పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులకు రావడం జరిగిందని మండలంలో సమస్యాత్మక గ్రామాలైన తగ్గుపర్తి, కోనాపురం, బెలుగుప్ప, వెంకటాద్రిపల్లి గ్రామాలకు సెంట్రల్ ఫోర్స్ ఒక్కొక్క గ్రామానికి నలుగురు చొప్పున 16 మంది సెంట్రల్ ఫోర్స్, మరియు అదనంగా ఒక్కొక్క కానిస్టేబుల్ నియమించడం జరిగిందని ప్రతి పోలింగ్ బూత్ లో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అంతేగాక నియోజవర్గానికి ఇద్దరు డిఎస్పీలను నియమించారని ఈ అధికారులు ఏ మండలంలో ఎప్పుడైనా ఎన్నికల ప్రక్రియ తనిఖీ చేయడానికి రావచ్చుఅని ఎస్సై శివ తెలిపారు.

## నేడు జరిగే ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**మండలానికి చేరుకున్న సిబ్బంది, ఎన్నికల సామాగ్రి**

**కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఎన్నికల నిర్వహణ**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికలు 2024 నిర్వహణలో భాగంగా మండలంలో ఈ నెల 13వ తేదీన (సోమవారం) జరిగే ఎన్నికలకు సర్వం సిద్ధమైం దని కట్టుదిట్టమైన ఏర్పాట్లు మధ్య ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని పోలింగ్ అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా 43పోలింగ్ కేంద్రాలలో 36,836మంది మహిళలు, పురుషులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. 43 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బంది ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి ఆరు మంది ప్రకారం మండల వ్యాప్తంగా 268 మంది పోలింగ్ సిబ్బంది మండలానికి రావడం అధికారులు తెలపడం జరిగింది.

# పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది





**-సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాం**

**- రిటర్నింగ్ ఆఫీసర్ అండ్ ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలోని 4 మండలాలలో 290 పోలింగ్ బూత్‌లకు కావలసిన ఈవీఎం తో పాటు వాటి సామాగ్రి ఫర్నిచర్ అంతయు కూడా ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం పిఓ,పిఓ లకు అందించి ఆయా పోలింగ్ బూతులకు పంపించడం జరిగిందని రిటర్నింగ్ ఆఫీసర్ అండ్ ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉదయం 6 నుంచి సాయంత్రం వరకు ఈ పంపిణీ కార్యక్రమంలో బిజీబిజీగా గడిపారు. అధికారులు సిబ్బంది సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాల తరలింపును ఎన్నికల అబ్జర్వ్ కూడా పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. ఆయా పోలింగ్ బూత్‌లకు ఏర్పాటుచేసిన, బందోబస్తుకు కూడా ఉన్న పోలీసులను కూడా పంపడం జరిగిందని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం చేయడం జరిగిందని, పట్టణంలోని మార్కెట్ యార్డ్ ద్వారా నియోజకవర్గంలోని ధర్మవరం, రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో 290 పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే పోలింగ్ బూతులుగా ఏర్పాటు చేశామని, అక్కడ కూడా అన్ని మౌలిక వసతులు కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్దకు పిఓ,పివోలు హాజరై, ఎన్నికల మెటీరియల్ను అందించడం జరిగిందన్నారు. అనంతరం ఎన్నికల అబ్జర్వర్ రామ్ చంద్ర తివారి రిటర్నింగ్ అధికారి వెంకట శివరామిరెడ్డిలు ఎన్నికల నిర్వహణపై తగు సూచనలు,సలహాలు జాగ్రత్తలను వివరించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పిఓలు, ఏపీవోలు, రిజర్వు, మైక్రో అబ్జర్వ్, రూట్ ఆఫీసర్లు, సెక్టార్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల అధికారులకు అందరికీ కూడా అన్ని వసతులతో పాటు భోజన సౌకర్యం కూడా కల్పించి సోమవారం జరగబోయే ఎన్నికలకు అన్ని సర్వం సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్, ఉప ఎన్నికల తహశీల్దార్ షణ్ముఖ యాదవ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేతిరెడ్డిపై కేసు నమోదు

**-ఎన్నికల కోడ్ ఉల్లంఘించడం పై ఈసీ కొరడా**



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పై ఎన్నికల కమిషన్ కొరడా ఝులిపించింది. ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పై కేతిరెడ్డి ఎన్నికల ప్రచారంలో బూతు పురాణం అందుకోవడంతో ఎన్నికల కమిషన్ కేసు నమోదు చేసింది. ఈనెల 11న ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్నికల సందర్భంగా కేతిరెడ్డి సత్యకుమార్ ను దుర్భాషలాడారు. సత్య కుమార్ యాదవ్ కులం విషయంపై ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడంతో పాటు పత్రికల్లో రాయలేని భాషలో బూతులు తిట్టారు. ఎన్నికల నియామావళికి విరుద్ధంగా ప్రవర్తించినందుకు ధర్మవరం మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు మేరకు ఎన్నికల కమిషన్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పై కేసు నమోదు చేసింది. ప్రశాంతతను కోరుకునే ధర్మవరం వాసులు ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ చర్యవల్ల ఎంతటి వ్యక్తులైన చట్టం ముందు సమానమే అన్నది నిరూపితమవ్వడం సంతోషకరం ఎన్డీఏ మిత్రపక్షాలు పేర్కొంటున్నాయి. ఈ సందర్భంగా పై విషయంలో ఏంతో హుందాగా వ్యవహరించిన కూటమి అభ్యర్థి సత్యకుమార్ అభినందనీయులని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత ధర్మవరంలో రౌడీ రాజ్యం అంతమయి ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని ఎన్ డి ఏ భాగస్వామి పక్షాలు పేర్కొన్నాయి.

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

# వరుస చోరీలు

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**బెంబేలెత్తుతున్న రోగులు వారి సహాయకులు**





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోజురోజుకీ చోరీల పరంపరను కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు ఒక ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్ లను ఎత్తుకెళ్తున్న వైనం అందరిని ఇబ్బందులకు గురిచేస్తుంది. రోగుల కోసం వారి సహాయకుల కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చిన వారికి తమ వంతుగా తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తోందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా ఆటోల లోని బ్యాటరీలను పట్టపగలు చోరీ చేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఏకంగా బ్యాటరీలతో పాటు ఆటోలకు సంబంధించిన స్టెప్నీలను సైతం ఎత్తుకెళ్లారు. పట్టపగలు ఆసుపత్రిలో ఇలాంటి చర్యలు జరుగుతున్న అధికార యంత్రాంగం మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటికి సంబంధించి ఇంటి దొంగల పనేనా అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు సెల్ ఫోన్ చోరీలో రోజుకు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని అయినా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బాధితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. రాత్రి సమ యాలలో పట్టపగలు కూడా చోరీలో సర్వసాధారణం అయ్యా యని వారు వాపోతున్నారు. రోగం నయం చేసుకునే కి ఆసుపత్రికి వస్తే వేలకు వేల సంబంధించిన విలువైన వస్త్రాలు మాయమవుతున్నాయని వారు వాపోతున్నారు. దీనికి కారణం ఎవరు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చిన ఇలాంటి వ్యవహారం సర్వసాధారణంగా మారిందని బాధితులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవ చూపాలని కోరుతున్నారు.



### న్యాయస్థానం ఆదేశాలతో..

# ధర్మవరంలో అదనపు కేంద్ర బలగాలు మోహరింపు



**ధర్మవరం మేజర్ న్యూస్** సమస్యాత్మక నియోజకవర్గంగా పేరొందిన ధర్మవారా నికి కేంద్ర ఎన్నికల సంఘం అదనపు కేంద్రబలగాలను కేటాయించింది. ధర్మవరంలో ఇటీవల అధికార పార్టీ ప్రత్యర్థి పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు తెగబడుతుం డటంతో ఇక్కడ ప్రజలు సైతం భయాందోళనకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. దీం తో ధర్మవరం బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి సత్యకుమార్యాదవ్ ధర్మవరంలో వైసీపీ ఆగడాలు మితిమీరిపోయాయని ఇటువంటి తరుణంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగే అవకాశాలు సన్నగిల్లాయని ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అందుకు ఇటీవల జరిగిన దాడులకు సంబంధించి క్లిప్పింగ్లు సైతం న్యాయస్థానం ముందు ఉం చినట్టు తెలుస్తోంది. దీంతో స్పందించిన న్యాయస్థానం అదనపు బలగాలను కేటారు ఉంచాలని ఎన్నికలసంఘానికి సూచించారు. దీంతోఎన్నికల సంఘం ఏఎస్పీ ఆధ్వర్యంలో కేంద్రప్రత్యేక బలగాలు ఏర్పాటుచేశారు. ఈ ప్రత్యేకబలగాలు ధర్మవరం కు చేరుకున్నాయి. ధర్మవారానికి కేంద్ర బలగాలు కేటాయింపు పట్ల ఎన్డీఏ కూటమి ప్రజలు కూడా హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# ఓటు కోసం స్వగ్రామాలకు..

**-ఇతర రాష్ట్రాల నుంచి తరలివస్తున్న ఆంధ్రా ఓటర్లు**



**ధర్మవరం మేజర్ న్యూస్** ఎన్నికల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రవా సాంధ్రులే కాకుండా ప్రవాసభారతీయులు సైతం ఓటు కోసం స్వగ్రామాలకు తరలి వస్తుండటంతో గ్రామాలు సైతం బంధు వులతో కిక్కిరిసి పోతోంది. సోమవారం సాధారణ ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలు జరుగు తున్నాయి. ఈ క్రమంలో ఇతర దేశాలలో ఉన్న ఆంధ్రా వాసులే కాకుండా బెంగుళూర్, తెలంగాణ, చెన్నై, పూణె, ముంబాయ్,ఒరిస్సా తదితర రాష్ట్రాల్లో ఉన్న ఆంధ్రావాసులంతా పట్టుధలతో ఓటు వేసి అభివృద్ధికి తమవంతు కృషిచేయాలన్నదే తమ అభిమతమని పలువురు ఓటర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే ఓటు వేయడానికి వచ్చే ఇతర ప్రాంతాల వాసులు వారి ప్రయాణానికి వాహనాల ఇక్కట్లు ఇబ్బందికరంగా మారింది. చివరికి ఆటోలో, ప్రత్యేక బస్సులు సైతం అద్దెకు తీసుకుని బృందంగా తరలివస్తుండగా రైళ్లన్నీ కిటకిటలాడి పోతున్నాయి. హైదరాబాద్ నుంచి ధర్మవరం రావాలంటే రూ.1500 నుంచి రూ.2500 వరకు డిమాండ్ చేస్తున్నారంటే పరిస్థితిని అంచనా వేయవచ్చు.

# ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోండి

**-నియోజకవర్గంలో మహిళా ఓటర్లే అధికం**

**- రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం, రూరల్, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండల ప్రజలందరూ కూడా తమ యొక్క అమూల్యమైన ఓటును ఈ నెల 13 అనగా సోమవారం నాడు తమకు కేటాయించిన పోలింగ్ బూత్లలో ఓటును వేసి సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో, రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్యలో మహిళల సంఖ్య అధికంగా ఉంది. నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,45,758 కాగా, వీరిలో పురుషుల సంఖ్య 1,21,764 మంది, మహిళల సంఖ్య 1,23,974 మంది, ఇతరులు 20 మంది కలరని తెలిపారు. నియోజకవర్గంలో పోలింగ్ బూతులు 287 కలవు. ఈనెల 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మహిళలే కీలక పాత్ర వహించనున్నారని తెలిపారు. నియోజకవర్గ ఓటర్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కూడా కౌంటింగ్ లో ఉంటాయని తెలిపారు. ప్రతి ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటుతోనే అభివృద్ధి అన్న కార్యక్రమం ముందంజలో ఉంటుందని తెలిపారు.



## భోజన వసతి సరిగా లేదంటూ

# ఉద్యోగుల పెదవి విరుపు..

కదిరి, మేజర్ న్యూస్ : ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు వచ్చిన అధికారులకు సరిగా భోజనం వసతిని సైతం ఏర్పాటు చేయకపో వడంపై పలువురు ఉద్యోగులు అధికారు లను తీరుపై మండి పడ్డారు. ఆదివారం కదిరి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు నేడు జరిగే పోలింగ్కు సంబంధించి విధుల్లో పాల్గొనేందుకు అధికా రులు ఈవీఎంలు ఇతర సామాగ్రిని తరలించడానికి వచ్చారు. అయితే మధ్యాహ్న సమ యంలో ఉద్యోగులకు సరైన భోజన వసతిని సైతం ఏర్పాటు చేయలేదని పలువురు ఆరోపించారు. దండు బియ్యం తో వండిన భోజనం పెట్టారని పలువురు ఉద్యోగులు వాపోయారు. దాదాపు పోలింగ్ విధుల్లో పాల్గొనే అధికారు లంతా వట్టించిన భోజనం చూసి సరిగా లేదంటే తప్పుపట్టారు. కనీసం సోమవారమైన మంచి భోజనం పెడతారా? లేదా? అంటూ విధుల్లో ఉన్న ఉద్యోగులు చర్చిం చుకోవడం జరిగింది.

## పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

### - కదిరి డిఎస్పి శ్రీలత

కదిరి, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం జరగనుండగా కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద పండిత బందోబస్తు చర్యలు చేపట్టినట్లు కదిరి డిఎస్పి శ్రీలత వెల్లడించారు. ఆదివారం కదిరి పట్టణంలోని ఆర్ అండ్‌బి బంగ్లా నందు జీవిత ప్రాంతాల నుంచి, కర్ణాటక ప్రాంతం నుంచి విధుల్లో పాల్గొన్నం దుకు పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బంది తరలిరాగా వారందరికీ డ్యూటీలను డీఎస్పీ ఆధ్వర్యంలో నియమిం చారు. ఆయా మండలాల ఎస్ఐల పర్యవేక్షణతో పాటు పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద ఇలాంటి గొడవలు ఘర్షణలు చేసుకోకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీ నాయకులకు కూడా సహకరించాలని పేర్కొన్నారు.

ఆంక్షలివే.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలే.. ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుం ది. ఐదుగురు మించి ఎక్కడైనా గుమిగూ డితే చర్యలు తీసు కుంటారు. ఎన్నికలు ముగిసే వరకు రెండు రోజుల పాటు (మే 11 సాయంత్రం 5 గంటల నుంచి మే 13 సాయంత్రం 6 గంటల వరకు) వైన్ షాపులు, బార్లు మూసి ఉంచు తారు. లిక్కర్ అమ్మ కాలు నిషిద్ధం. పోలింగ్ ముంగిట ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు జరుగు తుంటాయి. కాబట్టి పోలీసులు డేగ కన్ను వేస్తారు. ఎన్నికల ఊరేగింపులు, ర్యాలీలు, సినిమాలు, టీవీల ద్వారా ప్రచారం నిర్వహించడం నిషిద్ధం. మొబైల్స్ ద్వారా ఎన్నికల సందేశాలను పంపిం చడం, ఒపీనియన్ సర్వేలు వెల్లడించడం నిషిద్ధం. ఎన్నికల నిబంధనలు అతిక్ర మిస్తే రెండేళ్ల జైలు శిక్ష లేదా భారీ జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని జెకె పల్లి ప్రాథమిక పాఠశా లలో పనిచేస్తున్న 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ కాంట్రాక్ట్ ఉపాధ్యాయుడు రఘు వీరారెడ్డి ఆదివారం కొట్టువారుపల్లీలో పోలింగ్ సందర్భంగా తెలుగుదేశం ఏజెంట్ పొరాలను నింపుతూ నేటి దినపత్రిక సూర్య కు రెడ్ హ్యాండెడి గా దొరకడం విశేషం. ఎన్నికల నియమాలు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో గాని, పాల్గొంటే వారిపై ప్రత్యేక నీగా ఉంచింది. అయితే ఆదివారం రాత్రి ఉపాధ్యాయుడు రఘువీరా రెడ్డి బరితెగించి తెలు గుదేశం పార్టీ తరపున ప్రచారంతోపాటు, ఏజెంట్లుకు సకారం అందించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఉపాధ్యాయునిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ఓటు వేయడానికి సొంత గ్రామాలకు తరలివచ్చిన ఓటర్లు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** నేడు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తన ఓటును హక్కును వినియోగిం చుకోవడానికి సుదూర ప్రాంతాల నుండి ఓటర్లు తమ సొంత గ్రామాల కు అధిక సంఖ్యలో చేరుకున్నారు. 2020 కరోనా సమయంలో గ్రామాలు, జనాలతో ఉండేవి. అయితే అందుకు భిన్నంగా ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్విని యోగం చేసుకోవ దానికి గత వారం రోజుల నుండి వివిధ నగరాలలో ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న గ్రామాల ఓటర్లు, తమ సొంత గ్రామాలకు చేరుకోవ డంతో పల్లెలు కళకళలాడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటును తనకు నచ్చిన అభ్యర్థి ఓటు వేయడానికి, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ గ్రామాలకు చేరుకోవడం జరిగింది. అందులో భాగంగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు, వలస ఓటర్లతో తమకు అను కూలంగా ఉంటుందని వారు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. గత 2019 సార్వత్రిక ఎన్ని కలను పోల్చుకుంటే ఈ ఎన్నికలు చాలా ఎక్కు వగా పోలింగ్ శాతం అయినట్లు రాజకీయ పార్టీ నాయకులు అంచనాలో ఉన్నారు. ముఖ్యంగా హైద రాబాద్, కర్ణాటక, తమి ళనాడు, మహారాష్ట్ర ప్రాంతాల్లో ఉన్న వలస ఓటర్లు ముందుగానే వచ్చి, గ్రామాల్లో అంద ర్నీ పలకరిస్తూ ఆప్యా యతలను పంచుతు న్నారు. తద్వారా ఆర్టీసీ బస్సులు, రైళ్లు, ఎక్కువ ప్రయాణికు ల రద్దీగా ఉన్న గ్రామాలకు చేరుకోవడం జరిగింది.

గత ఎన్నికలను పోల్చుకుంటే ఎన్నికల్లో, ఉద్యోగులు కూడా అధిక శాతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పలువురు మేధా వులు, విశ్లేషణ చేస్తు న్నారు. 18సంవత్స రాల నిండిన యువతి ,యువకులు, తొలిసారిగా ఓటు హక్కు పొంది ఉంటే ఆనందంగా ఓటు వేయడానికి ఉత్సాహం చూపుతు న్నారు. మండలానికి కర్ణాటక నుండి అధిక సంఖ్యలో ఓటర్లు గ్రామాలకు విచ్చేస్తున్నారు. బ్రతు కుతెరువు కోసం కర్ణాటక ప్రాంతానికి వెళ్లిన యువతి, యువ కులు, అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. ఓటర్లు భౌత్యం ఎటువైపు ఉంటుందో, జూన్ 4 వరకు వేసి చూడాల్సిన అవసరం ఉందని మేధావులు ఎదురు చూస్తు, ఉంటారు.

# ఎన్నికల కోసం పటిష్టమైన నిఘా

**- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి**

**- గుత్తి మండలం తొండపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు**

**- పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి జిల్లా ఎస్పీతో కలిసి మాట్లాడిన జిల్లా కలెక్టర్**



అనంతపురం, మేజర్‌న్యూస్ : సాధారణ ఎన్నికల పోలింగ్ 13న జరగనుండడంతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి నిరంతరం అత్యంత అప్రమత్తంగా ఉండాలని సిఏపిఎఫ్ బలగాలను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. ఆదివారం సాయంత్రం సాధారణ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో గుత్తి మండలం తొండపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి సిఏపిఎఫ్ బలగాలతో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తో కలిసి జిల్లా కలెక్టర్ మాట్లాడారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొండపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం పరిధిలో అత్యంత ప్రశాంతంగా, శాంతియుతంగా ఎన్నికల పోలింగ్ జరిగేలా కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించాల న్నారు. ఈనెల 13వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించాలన్నారు. గతంలో ఇక్కడ గొడవలు జరిగిన నేపథ్యంలో ఈ పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ పోలీస్ బందోబస్తుతో పాటు నలుగురు సిఏపిఎఫ్ (సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్స్) ని ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. సిఏపిఎఫ్ బలగాలు అప్రమత్తంగా ఉండాలని, పాఠశాల కాం పౌండ్ వాల్ దాటి లోపలికి ఎవరూ రాకుండా నిఘా ఉంచాల న్నారు. ఎలాంటి గొడవలకు తావివ్వకుండా వెబ్ క్యాస్టింగ్ చేయడం జరుగుతోందన్నారు. ఏ విధమైన చిన్న సంఘటన జరిగినా సమా చారం అందించాలని, పోలింగ్ ప్రక్రియను పటిష్ట భద్రత మధ్య నిర్వహించాలన్నారు. అనంతరం గుత్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీతో పాటు జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ ఈవీఎంలను ఎక్కడ భద్రపరుస్తున్నారు, పోలింగ్ కోసం చేపట్టిన అన్ని రకాల చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల పోలింగ్ కోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# బాబువి ఆచరణ సాధ్యం కాని హామీలు

**- అధికారం కోసమే కూటమితో కుట్రలు - గద్దెనెక్కేందుకు ప్రజలకు సూపర్ సిక్స్ మాయలు**

**- నాడు తప్పు అన్నాడు మళ్ళీ ఇప్పుడు కొనసాగిస్తానంటున్నాడు - సాయి మహేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మునిరత్నం**

అనంతపురం, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు అధికారం కోసం మళ్ళీ ప్రజలను మోసం చేసేందుకు ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇస్తున్నాడని, ప్రజలకు సూపర్ సిక్స్ మాయలు చూపుతున్నాడని, కూటమి ఓటమి చెందితేనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు, అభివృద్ధి సాధ్యమవుతుందని సాయి మహేశ్వర ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్, వైసిపి నాయకులు డాక్టర్ ముని రత్నం తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, మంచి వ్యక్తులకు ఓటు వేసి నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని, అన్ని వర్గాల అభివృద్ధి ఆకాంక్షించే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది వైసిపి పార్టీ ఒక్కటేనని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏపీ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని, ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక చంద్రబాబు మొదట్లో వాలంటీర్ వ్యవస్థను తప్పు పట్టి మళ్ళీ ఇప్పుడు కొనసాగిస్తామని చెప్పడంలోనే ఆయన కుటిల బుద్ధి బయటపడింది అన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని అన్ని వర్గాల అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న వైసిపి పార్టీకి, వైసిపి పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులందరికీ ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ముకుళిత హస్తాలతో మునిరత్నం అనంత ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.



# నేడు పోలింగ్.. సర్వం సిద్ధం..

- ఈవీఎంలను అధికారులకు అందజేసిన ఉన్నతాధికారులు
- నియోజకవర్గంలో 281 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 2,53,420 ఓటర్లు

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర శాసనసభ, పార్లమెంటు ఎన్నికల పోలింగ్ నేడు జరగ నుంది. పోలింగ్ సంబంధించిన సామాగ్రిని అందజేయడానికి కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠ శాల క్రీడా మైదానంలో అధికారులు పంపిణీ చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీ లకులు అనుబ్ కుమార్ పరిశీలించారు. కదిరి ఆర్వో వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరిగే ఎన్నికలకు సంబం ధించి ఈవీఎంలను ఇతర సామాగ్రిని పిఓలకు పంపిణీ చేశారు. కదిరి నియోజక వర్గంలో మొత్తం 2 81 కేంద్రాల్లో పోలింగ్ నిర్వహి స్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 32 మంది సెక్టర్ అధికారులు, 62 మంది రూట్ ఆఫీసర్లు, 337 మంది పిఓలు, 337 మంది ఏపీవోలు, 1349 మంది ఓపిఓ లు, 61 మంది మైక్రోఅబ్జర్వర్లు నియ మించినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రం నందు ఎన్నికలను సజాగా నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కదిరి నియోజకవర్గంలో 2,53,420 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకోవడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆర్వో వంశీకృష్ణ తెలిపారు. పోలింగ్ జరిగే అన్ని కేంద్రాల్లో ఏమైనా సమస్యలకు తలెత్తితే అప్పటి కప్పుడు సమస్య పరిష్కారానికి మైక్రో అబ్జర్వర్లు చర్యలు చేపడతారని తెలియ జేశారు. ప్రతి ఒకరు తమ హొటల్ అక్కను ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నదే లక్ష్యంగా ఏర్పా ట్లు చేయడం జరిగిం దన్నారు.



ఈ సందర్భంగా అని పిఓ, ఏ పిఓలకు ఈవీ యంలు, ఇతర సామా గ్రిని అందజేసి ప్రత్యేక వాహనాలలో ఆయా పోలింగ్ సెంటర్లకు ఆదివారం సాయంత్రం అధికారులు తరలి వెళ్లారు. సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ఉంటుందని ఆర్వో తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి మూసే వరకు ప్రతిక్షణం పరిరక్షిం చడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలు ఘర్షణలకు పాల్పడితే వారిపై చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు.

# పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేలా పటిష్ట చర్యలు

**– జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణ కల్పించాం... నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి అని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. జిల్లాలోని పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలతో జిల్లా అంతటా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నాం అని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద మరింత నిఘా ఏర్పాటు చేశాం... ఈ పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర సాయుధ పోలీసులను నియమించామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే నిర్దేశిత టైంలో క్విక్ రెస్పాన్స్ టీం, స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ సిబ్బంది వెళ్లి ఘటనలను సద్దుమణిచేలా కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉంచాం అని అన్నారు. హింసారహిత ఎన్నికలే లక్ష్యంగా ముందస్తు చర్యలు తీసుకుని రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ ప్రత్యేక దృష్టి సారించాం అని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నియమ నిబంధనలు పక్కాగా అమలులో ఉంటాయి. ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఓటు హక్కును వినియోగించు కోవడంలో ఎవరైనా ఆటంకపరిచినా... ప్రలోభాలకు గురి చేసినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గొడవలు, అల్లర్లకు దిగి కేసుల్లో ఇరుక్కోకండి... ప్రశాంతంగా ఉండండి అని అన్నారు. చట్టాన్ని అతిక్రమించడం... చట్టాన్ని చేతుల్లో తీసుకోవడం నేరం ...పుకార్లు, వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. నీళ్ల బాటిళ్లు, ఇంకు సీసాలు, బాల్ పెన్నులు, మొబైల్ ఫోన్లు, తదితర విలువైన వస్తువులేవి పోలింగ్ కేంద్రాలలోకి అనుమతి లేదన్నారు. పోలింగ్ జరిగే ప్రాంతాలలో సి.సి కెమేరాలు, బాడీ వార్న్ కెమేరాలతో నిఘా ఉంచామన్నారు. ఓటు వేసిన అనంతరం ప్రజలు ఆయా పరిసరాలలో గుంపులుగా గుమిగూడకుండా ఇళ్లకు వెళ్లాలి అని తెలిపారు.



పోలింగ్ లొకేషన్ పరిసరాలలో 144 సెక్షన్ , 30 పోలీస్ యాక్టులు అమల్లో ఉంటాయి అని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా, సాఫీగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జిల్లా పోలీసుశాఖ విజ్ఞప్తి చేసారు. ఎన్నికల వేళ ఏవైనా సమస్యలు ఉంటే డయల్- 100 లేదా జిల్లా పోలీస్ ఎన్నికల విభాగం ఫోన్ నంబర్ 9392918293 కు తెలియజేయాలని... రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతీ పౌరుడు వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఆలయాల సందర్శనలో మాజీ మంత్రి పరిటాల సునీత

**– పెనుకొండ బాబయ్య దర్గా, పెనుకొండ గేట్ ఆంజనేయస్వామి క్షేత్రాల సందర్శన**



పెనుకొండ, మేజర్‌న్యూస్ : ఎన్నికల ప్రచారం ముగియడంతో మాజీ మంత్రి పరిటాల సునీత ఓ వైపు పోలింగ్ కు సంబంధించి ఏర్పాట్ల పై పర్యవేక్షిస్తూ.. ఇంకోవైపు దైవ దర్శనాలతో బిజీ బిజీగా గడిపారు. ఆదివారం ఆమె పెనుకొండ సమీపంలోని గేట్ ఆంజనేయస్వామి ఆలయాన్ని, పెనుకొండ బాబయ్య స్వామి దర్గాను దర్శించుకొని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. పెనుకొండ నియోజకవర్గంలో ఉన్నప్పుడు ప్రతి ఎన్నికల సమయంలో ఇలా దర్గాతో పాటు ఆంజనే యస్వామి ఆలయాన్ని దర్శించుకోవడం ఆనవాయి తీగా వస్తోంది. ఇందులో భాగంగానే ఆమె క్షేత్రాలకు వెళ్లారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు ఈ ఎన్నికల ద్వారా మంచి జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, అమరాపురం

# రోడ్డులో నిలబడిన వ్యక్తులపై దూసుకెళ్లిన కారు

**ముగ్గురికి గాయాలు**

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆలూ డి గ్రామం బస్టాండ్ వద్ద ఆదివారం రాత్రి మధుడి నుంచి శిర వైపు వెళుతున్న కారు అతివేగంతో వస్తు రోడ్డుపై నిలబడిన ముగ్గురు వ్యక్తులపై దూసుకెల్లడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. స్థానికులు తెలిపిన కథనం మేరకు ఆలూడి గ్రామానికి చెందిన లోకేష్, లక్ష్మీకాంత, నరసింహారాజులపై కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో లోకేష్ పై కారు ఎక్కి కొంత దూరం వరకు ఈడ్చుకెళ్ళి నిలిచింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే కారు ఎత్తి కింద పడి ఉన్న లోకేష్ ను బయటకు తీశారు. అయితే లోకేష్ స్పృహ కోల్పోయి కోమాలోకి వెళ్ళాడు. హుటా హుటిన కుటుంబీకులు ప్రమాదంలో గాయపడిన ముగ్గురిని సిరా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.. లోకేష్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారని బంధువులు తెలిపారు. లక్ష్మీకాంతకు కాలు విరిగింది. నరసింహ రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాద సంఘటనపై సమాచారం అందుకున్న అగళి ఎస్సై వీరేశ్ అక్కడికి చేరుకొని ప్రమాదం పై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గురైన కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరేష్ తెలిపారు.

